కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ నూతన కౌన్సిల్ సమావేశం 10 వ తేదిన మున్సిపల్ స్పెషల్ అప్పర్ ప్రైమరీస్కూలుకో జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. విజయరాఘవ రాజు, ఎం. ఎల్. సి. అధ్యక్షతన జరిగింది. శ్రీ యం. పార్థసారథి ప్రార్థనా నంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగముని చే కార్య దర్శి ఏవేవిక, జమా ఖర్చులు ప్రవేశపెట్టబడి సభ్యుల సుదీర్ఘ చర్చల అనంతరం ఆమో దింపబడినవి. ఈ పాయి విజయ దర్శిం పుపైనను, ఇండో - అమెరికన్ ఫౌండేషన్ ఒడంబడిక పైనను ఆధ్యక్షులు సభ్యులకు వివరించారు కొఠారి కమిషన్ సిపారసులను ఆమలుపర. పించుకోవలసిన ఆగత్యము. ఏకసభ్య కమిటీ రిపోర్టును నవంబరులోగా ఆమలు జరించుకొనుట మొలగు రక్షణ సమస్యలపై సభ్యుల తమ చర్చలను కొనసాగించారు. జిల్లా నలుమూలలనుండి దాదాపు 65 మంది వరకు నూతనముగా ఎన్నుకొనబడిన జిల్లా కౌన్సిలర్లు ప్రత్యేకాహ్వానితులుగా 30 మంది మొత్తం 95 మందివరకు హాజరైనారు. తై రెక్టరు శ్రీ రాజగోపాల్ కడప జిల్లాలో డిశంబరు నెలలో పర్యటించునపుడు ప్రొస్తుటూరు, కడప, అక్కిరెడ్డిపల్లి, రాజం పేటలలో నాలుగు సమావేశాలను నిర్వహించారు.

తీర్మానములు ఆమోదించిన తదుపరి జిల్లా సంఘానికి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక రాష్ట్ర కౌన్సిలర్ ఎన్నిక ఏకగ్రీవముగా జరిగింది. నేటికి ఆఫీసు చేరిన సభ్యత్వ కోటానుబట్టి వివిధ సమితుల నుండి మొత్తము 1517 మంది సభ్యులుగా చేరారు.

నూతన కార్యవర్గం

సంఘానికి నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు. జిల్లా సంఘ అధ్యక్షులుగా శ్రీ వి. విజయరాఘవరాజు; ఉపాధ్యక్షులుగా శ్రీ టి. లక్ష్మీరెడ్డి, శ్రీ ఎస్. సుబ్బరాయుడు; ప్రధాన కార్యదర్శులు శ్రీ యస్. రాజా సాహెబ్, శ్రీ కె. మోహన్‌లు; కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు టి. సుబ్బరామన్న, వి. గంగుల య్య, యస్. వెంకటరెడ్డి, ఎ. వెంగయ్య, వి. లక్ష్మన్న, కె. నాగిరెడ్డి, జె. రామన్న, పి. లక్ష్మిరెడ్డి, పి. రామన్న, పి. గంగన్న, సి. ఎరికెలరెడ్డి, ఎస్.పి. ఖానింసాబ్, యం. పార్థసారథి, పి. హనుమంతు; ఉద్దుదస్థానానికి శ్రీ ఎస్. బాబుగారులు ఏకగ్రీవముగా ఎన్నికైనారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా, శ్రీయం. పార్థసారథి, శ్రీ ఎం.వి. శేషయ్య, శ్రీ వి. భూషణం, శ్రీ యర్. పి. ఖానింసాహెబ్, శ్రీ యస్. రాయిరెడ్డి, శ్రీ కె. మోహన్, శ్రీ ఎం. సుబ్బరామరెడ్డి, శ్రీ ఎస్ సుబ్బన్న, శ్రీ పీస్. ఖానింసాహెబ్, శ్రీ ఎల్లా రెడ్డి ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

ఈ దిగువ తీర్మానములు ఆమోదింప బడినవి.

1. 1-4-61 ముందు రిటైర్ అయిన టీచర్లకు కూడ పెన్షను కొరకుం కలిగించు నందుకు, ఉపాధ్యాయుల ఉద్యోగ పరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరములు వరకు పెంచినందుకు ప్రభుత్వాన్ని యీ కౌన్సిలు అభినందిస్తున్నది.

2. కేంద్రప్రభుత్వం నియమించిన కొఠారి విద్యాకమిషన్ చేసిన సిపారసులకు ఉపాధ్యాయులకు వెంటనే వర్తింపచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని యీ కౌన్సిల్ డిమాండుచేస్తున్నది.

3 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనియమించిన పేకమిషన్ రిపోర్టును వెంటనే కెస్పించు ఏర్పాటు చేసి, ఆ సిపారసులను దీశంబరు లోగా ఆమలు జరపాలని ప్రభుత్వాన్ని ఈ కౌన్సిల్ డిమాండు చేస్తున్నది.

4. రూపాయి పలవను కేంద్ర ప్రభుత్వం తగ్గించిన పలితంగా ఏర్పడిన ఆర్థికపరిస్థితిని తట్టుకునేందుకుగాను ఉపాధ్యాయుల, ఉద్యోగుల మూల వేతనంలో 25% ఆదనంగా వెంటనే వెంచాలని ప్రభుత్వాన్ని ఈకౌన్సిల్ కోరుచున్నది.

5. ఇండో - అమెరికన్ ఫౌండేషన్ స్కీమును మన దేశంలో ఆమలుజరిపి నందున మన యువతరంలో తానిన రాదాలు ఏర్పడి సాధించుకొన్న స్వాతంత్ర్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. గాన ఆ ఒడంబడికను రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ కౌన్సిల్ ఆభ్యర్థిస్తున్నది.

6. ప్రతి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఆట్టు, క్రాపు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లతోనూ ఆన్ని సబ్జక్టులకు టీచర్లను వెంటనే నియమించుటకు ఉత్తర్వులనిచ్చి అప్పర్ ప్రైమరీ పాఠశాలల స్కీమును జమ్మపరం చేయాలని ఈ నమావేశం ప్రభుత్వాన్ని కోరుచున్నది. ఈ పాఠశాలలకు మిడిల్ స్కూలు ప్రతిపత్తిని కలిగిస్తూ హెచ్మాస్టరులుగావున్న వి. యిడి. టీచర్లకు 15 బాపాయిలు గ్రాట్యూటి మంజూరుచేయాలని కోరుచున్నము.

7. జిల్లా పరిషత్తు సంచాయతీ సమితి, వ్యవస్థలుంచి సెకండరీ ఎలిమెంటరీ పాఠశాలను తప్పించి ఉపాధ్యాయులు విద్యాశాఖలు ప్రజలు సమూన ప్రాతినిధ్యంగల ఎడ్యుకేషన్ బోర్డుల ఆధ్వర్యం క్రిందకు తీసుకరావాలని ఈ కౌన్సిల్ ప్రభుత్వాన్నికి కోరుచున్నది. ఇందుకు అవసరమైన ఉద్యోగాన్ని ప్రారంభించాలని ప్రదేశ్ పెక రేషన్‌ను ఈ కౌన్సిలు కోరుచున్నది.

8. ఉపాధ్యాయుల మరణానంతరం వరి నంపత్సరములు వరకు కుటుంబ పెన్షన్ యిచ్చు పథకమును అమలు జరపాలని ప్రభుత్వాన్ని ఈ కౌన్సిల్ కోరుకున్నది.

9. రిటైర్ అయిన టీచర్లకు మూలవేత నములో సగభాగాన్ని పెన్షనుగా నిర్ణయించి పెన్షనుకు డి. ఏ. ను కూడా ఇవ్వాలని ఈ కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరుచున్నది.

10. టీచర్లు రిటైర్డు అయ్యే తేదీ నాటికి వారికి రావలసిన ప్రావిడెంటుఫండు మొత్తము ను పెన్ష న్ ను ఖచ్చితంగా అందించుటకు అవసరమైన కార్యక్రమాలను ముందుగా నిర్వ ర్తించాలని ప్రభుత్వాన్ని ఈ కౌన్సిల్ కోరుచున్నది.

11. 1964 పంచాయతీ ఎన్నికలలో టీచర్లు పనిచేసినందువల్లను ఆకాలమును ఎర్నండ్ లీవుగా గుర్తించాలని ప్రభుత్వము ఉత్తర్వు చేసింది. కాన జిల్లాలోగల పంచాయతీ సమితులు, మునిసిపాలిటీలు ప్రభుత్వ ఉత్తర్వు లీవర్ల సర్వీసు కాలములకు ఎర్నండ్ లీవుగా గుర్తించి లీవర్ల సర్వీసుం జిప్తముతో ఎంటర్ చేయాలని ఎండ్యు.వి.ర్.ఓలసుమునిసిపల్ కమిషనర్లు ఎయిడెడ్ చేసేజిమెంట్సుకౌన్సిల్ కోరుచున్నది.

12. పెండింగ్ బిల్స్‌మొత్తం

(మిగతా 6 వ పేజీలో)

ప్రేక్షకులకు - పరిశ్రమకు వంతెనగా వుంటూనే, ఉత్తమ చిత్రనిర్మాణానికికూడ కృషి

ఫిలిం జర్నలిస్టుల కర్తవ్యంగురించి అనంతపురం సభలో శ్రీ డి. సత్యనారాయణ సూచన

అనంతపురం, సెప్టెంబరు 14

అనంతపురం ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ నూతన కార్యాలయప్రారంభోత్సవం సెప్టెంబరు 10 వ తేదీ ఉదయం జరిగింది ఈ యేసు "లేపాక్షి"నాటకానికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీచే ఒబాయతొందిన శ్రీ దేవర్ల సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టి.కె.మురళీ పార్థన చేయగా శ్రీ పూజారి నారాయణస్వాగత మిచ్చారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో "ఫిలిం జర్నలిజం" గత మూడు దశాబ్దాలనుండి ప్రేక్షకులకు-

రేడియో

శనివారం సెప్టెంబరు 17

శక 1888 ★ భాద్రపద 26

విజయవాడ

337.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, భక్తి రంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ. సీనియర్లకు; 7.30 పాలబెల్లి; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వార్తా బృందం; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మిక లోక - సై. రిలే: 1.00 తరుణ భారతి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 సంప్రదాయ కీర్తనలు; 6.00 ఆం.వా; 6.05 వార్తా బృందం: 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తె. వా; 7.15 సైద్ధాంతవలె; 7.30 ఉద్యోగిభర్తల కార్యక్రమం; 8.00 శ్రోతల కోరిన పాటలు; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 లలితసంగీతం; 9.00 ఆం. వా: 9.15 వార్తలు; 9.20 వినోదసంగీతం: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11.00 ఆం.వా; 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి;

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ; 7.30 చేనేత; 7.45 సుగంధసంగీత; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 వి. రిలే; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలకు - ఉర్దూ: 12.05 ప్రసార సమాప్తి; 12.30 కార్మికులకు; 1.00 తరుణ భారతి. 1.30 ఆం. వా; 1.40 చిత్రపటీసే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 మహిళా - మహిళా; 3.00 కన్నడ శ్రోతలకు; 3.15 మరాఠీ శ్రోతలకు; 3.30 బాలానందం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. రిలే; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా-ఉర్దూ; (హైదరాబాద్, కడపమాత్రమే) 6.15 ప్రాం. వా: 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీప్తి; 7.30 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమం - చర్చ; 7.45 సంస్కృత నాటిక; 8.00 హిందీ ప్రసంగం; 8.10 వరిదయ పత్రం; 8.20 ఉర్దూ ప్రసంగం; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 చిత్రసీమ; 9.00 ఆం. వా: 9.15 ఉ. వా: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11.00 ఆం. వా; 11.05 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.40 వరకు

శనివారములు మాత్రము

(సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

39.42 మీ. (8355 కిలో సై.)

[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హై.ఎ.వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై.)

[హైదరాబాద్ మాత్రమే]

11.45 వయొలిన్; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 2.10 వయొలిన్; 2.20 లలితసంగీతం; 2.30 వి. ఆంకయ్య; 3.30 హై. ఎ. వలె; 4.00 ప్రసార సమాప్తి.

82.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె.వా; 7.15 హై. ఎ. వలె; 8.20 వేణువు; 8.30 హై. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 వినోద సంగీతం; 9.30 హై.ఎ.వలె; 11.10 వాతావరణసూచన. జన గణ మన. సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, పంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా); 7.15 సంగీత మంజరి; 7.30 సంగీతామృతం; 8.00 ఆం. వా. 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.30కి ప్రాంతీయ శ్రేయిదిగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.సైగూడా)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం.వా: 6.05 ప్రాంతీయ శ్రేయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు: వాణిజ్యవార్తలు; 6.40 కోయంబత్తూర్ ఆర్. లక్ష్మి; 7.00 తె.వా: 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.00 పుస్తక సమీక్ష; 8.15 హిందీలో కార్యక్రమం: 8.30 రేడియో న్యూస్ రీల్; 8.45 వార్తాగోష్ఠి; 9.00 ఆం. వా: 9.15 వార్తలు; 9.20 వినోద సంగీతం; 9.30 పాశ్చాత్య సంగీతం: 11.00 ఆం. వా: 12.05 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మానవ మస్తిష్క పరిశోధన

మానవ శరీరంలోని అవయవాలలో కెల్లా అత్యున్నతస్థాయికి అభివృద్ధిచెందినదీ, శరీరంలోని ఇతర అవయవాల కార్యకలాపాలను శాసించేది అయిన మెదడును గురించి పరిశోధించడం ఎంతో ఆసక్తిదాయకమైన విషయమేగాక, బాలా చిక్కులతోకూడిన పనికూడా. ప్రభుత్వ శరీర శాస్త్రజ్ఞులైన బి వాన్ పావ్లోవ్, "మెదడు ఒక పెద్ద సమస్య" అంటూ వుండేవారు.

వివిధ దేశాలలోని చాలా పరిశోధక సంస్థలు మెదడుకు సంబంధించిన సమస్యలను గురించి పరిశోధనలు జరుపుతున్నాయి. వాటిలో, మాస్కోలోని, సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తుకు చెందిన మస్తిష్క పరిశోధక సంస్థ జరిపే పరిశోధనలలో కొన్నిటిని గురించి ఈ దిగువ వివరిస్తాను.

ఈ సంస్థ దాదాపు 40 సంవత్సరాల క్రితం నెలకొల్పబడింది. ఆచార్య సెమ్యోన్ నర్కిసోవ్ దానికి శాశ్వత డైరెక్టరుగా వున్నారు. ఆచార్యులైన బవాన్ పిరిమోనోవ్, ఎలిజబెత్ కానొనోవా, గ్రిగొరి పొల్యాకోవ్, అలెగ్జాండర్ వాలఖోవ్, నటాలియా ప్రేమోజెన్స్కయా మిఖాయిల్ రదినోవిచ్, లెవ్‌బంకుయేవ్ మొదలైన వ్యక్తులు ఈ మస్తిష్క పరిశోధనలో చాలా కృషి చేశారు.

మస్తిష్క పరిశోధకసంస్థ, వివిధ పరిశోధనలు జరిపే సంస్థ మెదడుయొక్క నిర్మాణాన్ని గురించి జరిపే పరిశోధన దానికార్యకలాపాల పరిశీలనతో ఇత చేయబడుతుంది. ఆది ఒక పరికామాత్మక స్వభావం గల పరిశోధన. అందులో వివిధ జంతువుల మెదడులను వివిధ చారిత్రక దశలలో మానవుని మెదడును, వాటి నిర్మాణాలను, కార్యకలాపాలను పోల్చి చూస్తూ, దాని అభివృద్ధి క్రమాన్ని పరిశీలించడం జరుగుతోంది.

మా సంస్థలో పరిశోధింపబడే ప్రధాన మైన మస్తిష్క సమస్యలలో కొన్ని, మెదడు యొక్కనిర్మాణం, జ్ఞానేంద్రియాలలో ప్రారంభమై మెదడుయొక్క పైపొరతో అంత మయ్యే ప్రతిఫల చర్యాక్రమాలను వివరించడం మొదలైనవి. మన చుట్టూవున్న ప్రపంచంలో జరిగే వాటిని గురించి శబ్దము, దృష్టి, ఆఘ్రాణము, మొదలైన వాటి ద్వారాను వివరించడం, శరీరంలోని కండరాలు, ఇతర అంతరంగిక అవయవాలు మొదలైన వాటినుంచివచ్చే సంకేతాలను వివరించడం ఎలా జరుగుతుందో పరిశోధింపబడుతోంది.

ఆలా వివరింపబడిన సంకేతాలు మెదడులోని కేంద్రాపగమన బంధనాలద్వారా అందుకు సంబంధించిన అవయవాలకు ప్రసారం అవుతాయి. వాటి నసునరించి ఆ అవయవాలు తగు చర్యలు తీసుకుంటాయి. ఈ వని అంతా ఎలా జరుగుతుందో అర్థం చేసుకోడంపంటే అత్యంత సున్నితము సంక్లిష్టము అయిన శరీరపు గ్రహణశక్తి యొక్కని విసునుగురించి బాలావరకు తెలుసుకున్నట్లే అవుతుంది.

మస్తిష్క భూగోళం

మా పరిశోధక సంస్థ మస్తిష్క భూగోళాన్ని గురించి - అంటే, మెదడు ఆకారము, దాని పరిమాణము, సాంద్రత, దానిలోని వివిధ కణాల పేర్పాటు మొదలైన వాటిని గురించి - వివరంగా పరిశోధించింది. మొత్తం మెదడు అంతటి నిర్మాణ స్వరూపాన్ని గురించి పరిశోధించడం శేలిక పనికాదు. ఉదాహరణకు మెదడు పైపొర ఒక్కదానిలోనే 1500 కోట్ల నాడీ కణాలున్నాయి.

/ మెదడులో పై పొరలోని నాడీకణాల పరిమాణం, వాటి పేర్పాటు ఒక్కొక్క మనిషిలో ఒక్కొక్క రకంగా వుంటాయి. వివిధ మనుష్యుల శరీరాలలోని నాడీ కార్యకలాపాలు వివిధ రకాలుగా వుంటానికిదే కారణం కావచ్చు. అయినప్పటికీ, కొంతమంది విదేశీ శాస్త్రజ్ఞులు ఆపాదిస్తున్నట్లు, వేరు వేరు మానవ జాతులను, తెగలను గురించి తెలిపే ప్రత్యేక చిహ్నాలేవీ మానవ మస్తిష్క నిర్మాణంలో మనకు కానరావు.

మెదడు పైపొరలు జంతువులలో ఒక పధంగానూ, మనుష్యులలో మరొక విధంగానూ ఆవిర్భవించి చెందినట్లుయూడా తెలుసుకొనబడింది. ముందుగా ఏర్పడిన మెదడుపైపొరభాగాలు, కొత్తగా ఏర్పడిన వాటికంటె త్వరగావరిపక్వంచెందుతాయి. ఉదాహరణకు మెదడు పైపొరలో, తలను హేతువును వివరించే భాగం విడిగా వుంటుంది. మిగతా వాటికంటే దాని అభివృద్ధి త్వరగా పూర్తి అవుతుంది. మెదడు పై పొరలో దృష్టికి సంబంధించిన భాగం విషయంలాగా అంటే వని చెప్పవచ్చు.

మెదడు పైపొరలో తదుపరి పీర్పడే భాగాలు, మొదటి వాటికంటె ఆలస్యంగా అభివృద్ధి చెందుతాయి. మనిషికి, మాటకు, తెలివితేటలకు కలుజేసే ముఖ్యమైన భాగాలు ఆవే, అందుచేత అవి చాలా ప్రాముఖ్యం గలవి.

మూడు రకాల నాడీ కణాలు

మెదడు పైపొరలో ముఖ్యంగా మూడు రకాల నాడీకణాలున్నాయి. అవి, నక్షత్రాకారంలోను, పిరమిడ్‌లాగ కోణాకారంలోనూ, కదురు ఆకారంలోనూ వుంటాయి. మెదడు పైపొరను నాలుగు పైఅంతస్థులుగానూ రెండు దిగువ అంతస్థులుగానూ విభజింపవచ్చు.

నక్షత్రాకారంలో వుండే నాడీ కణాలు కతుగా రెండవ, నాల్గవ అంతస్థులలో వుంటాయి. ఈ రకమైన నాడీ కణాలు నాడీ సంకేతాలను ఎక్కువ కాలంగాని, తక్కువ కాలంగాని భద్రపరుస్తాయి. ఈ విషయమై మా పరిశోధక సంస్థ నేకరించిన సమాచారాన్నిబట్టి, కాంతి ప్రసరణ మూలంగా కలిగే నిబంధనాయుత ప్రతిఫల చర్యలు, శబ్దం మూలంగా కలిగే ప్రతిఫలవర్యాకంకంటె ఎక్కువనేపు భద్రపరుపబడి వుంటాయని తెలిసింది. మెదడులోని శబ్దగ్రాహక భాగాలకంటె దృష్టిసంబంధించినవిభాగాలలోఈనక్షత్రాకారపు నాడీ కణాలు ఎక్కువగా వుంటాయి. ఇవి ఇతర నాడీకణాలతో, ఆన్నిటికంటె ముందర కోణాకారపు నాడీ కణాలతో సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. ఈ కోణాకారపు నాడీకణాలలో ఎక్కువ భాగం, వాటిలో పొట్టివి తప్పపొడుగాటి నన్ను నితంతువులను కలిగివుంటాయి. ఆ తంతువులే మెదడు పై పొరయొక్క ఇతర భాగాలకు, కేంద్ర నాడీ మండల భాగాలకి సంకేతాలను అందజేస్తాయి.

వివిధ జంతువుల మెదడుల నాడీమండిలాలు

వివిధ జంతువుల మెదడులలోని నాడీ కణాల నిర్మాణాలను గురించీ వాటి పరస్పర సంబంధాలను గురించీ, మా పరిశోధక సంస్థలో వివరమైన పరిశీలనలుజరుపబడ్డాయి. మెదడులో వివిధ భాగాలు ఏర్పాటులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవానికి, ఈ కణాలనూ మొత్తం మెదడునంతనూ వేరుగా స్పష్టించి దానికి కావలసిన అంగాలేమిటో తెలుసుకో డానికి ఈ పరిశీలన చాలా ముఖ్యం. దృగింద్రియానికి మెదడుకూ సంబంధించిన విభిన్నంకలను సృష్టించే పని మా సంస్థలోని న్యూరోసైబెర్నెటిక్స్ ప్రయోగశాలలో ఇటీవలనే ప్రారంభమైంది. ఆలాంటి నమూనాలను తయారుచేయడం ఎంత ముఖ్యమైన వనో వేరే చెప్పనక్కరలేదు. మెదడును గురించి ఎక్కువవిగా అర్థం చేసుకోడానికీ, దాని కార్యకలాపాల వెనుకనున్న ప్రధాన సూత్రాల నుపయోగించి సాంకేతిక నమూనాలను తయారుచేయడానికీ ఆది చాలా అవసరం.

ఎలెక్ట్రాన్ సూక్ష్మదర్శిని సహాయంతో మేము మెదడులోని నాడీకణాల మెకోస్కోనిర్మాణం ఎలా వుంటుందో తెలుసుకో గలిగాము. దాని సహాయంతో తీసిన ఫొటోలు నాడీ కణాల మధ్యనుండే బంధాలను వివరంగా తెలియజేశాయి. ఆ బంధాలనే సైనాప్సెస్ అంటారు. ప్రతినాడీ కణానికీ "పైబ్రిల్స్" అనే అతిసన్నని పీచు బంటాయి. ఆవే ఒక కణానికి మరొక కణానికి బంధాలుగా పుంటాయి. మెదడు సైపొరలో ఇవి అనంఖ్యాకంగాను, అనేక ఆకారాలలోనూ వుంటాయి.

ఈ సైబిల్స్ ఆతి సున్నితమైనవనీ, బొషల ప్రభావంవల్ల కూడా దెబ్బతినేటంత సుకుమారమైనవనీ, మా సంస్థలో ఆచార్య ఎస్. నర్కిసోవ్ ఆయన సహచరులూ జరిపిన పరిశోధనలవల్ల తెలిసింది.

ఈ ఎలెక్ట్రాన్ సూక్ష్మదర్శినితో పరిశీలించడంద్వారా నాడీకణాల నిర్మాణం రహస్యాలను కూడా తెలుసుకోగల్గుతున్నాము. నాడీ కణాలకుండే పీచులంటి ఉపాంగాలు చాలా రకాలుగా వుంటున్నాయని తెలిసింది, రోగ పరిస్థితులలోనూ, మందులను వాడినప్పుడూ ఆవి చాలా మార్పులను పొందుతున్నాయి. ఈ మార్పులు ప్రత్యేకించి, నాడీ మండల కార్యకలాపాలమీద ఆధారపడి వుంటున్నాయి.

మా సంస్థలో జరిగే మెదడును గురించిన పరిశోధనలో శరీరశాస్త్రం, జీవరసాయన శాస్త్రం మొదలైన శాఖల పద్ధ నృజనాత్మక మైన సహకారం చాలావుంది. నిబంధనాయుత ప్రతిఫల చర్యలపై ప్రయోగాలు జరిపే లేబరేటరీలను, కద్దానికీ, కాంతికీ సంబంధించిన నిబంధనాయుత ప్రతిఫల చర్యలు మెదడు పైపొరలో వాటిప్రభావాన్ని వివరించే నాడీకణ నిర్మాణం మీదనోళా, వాటి పరిహరణం మీద అభివృద్ధి మీద కూడా ఆధారపడివుంటాయి. తుక్కంలోనూ, కోతులలోనూ కాంతివల్ల ర్థం వల్ల కలిగే నిబంధనాయుత ప్రతిఫల చర్యలను పోల్చిచూసినప్పుడు దీని స్పష్టంగా కనిపిస్తోంది. ఉదాహరణకు తుక్కంలోనూ, గబ్బిలాలలోనూ, గంధమీను చేపలలోనూచేసే అల్ట్రాశ్రవ్యాన్ని గ్రహించడంలో సామర్థ్యం చాలా ఎక్కువగా వుంటుందో గమనార్హం. ఈ జంతువుల మెదళుల పైపొరలో శబ్ద గ్రాహక భాగాలు ప్రత్యేకంచి ఎక్కువ అభివృద్ధి చెందివుండే అందుకు కారణం.

ఇప్పుడు మనకున్న ఆధునిక శస్త్ర పరికరాల సహాయంతో పరిశోధనంలో జరిగే మస్యూక్ పరిణామ క్రమం విధానాలను సమాలు చేయగల్గుతున్నాము. దీనిమూలంగా ఆకలి నిద్రాంతి తీసుకుంటున్నప్పుడూ ఉద్రిక్తపైపున్నప్పుడూ దాని కార్యకలాపాల క్రమ విధానాలను గురించి ఇంకా ఎక్కువగా అర్థంచేసుకోడానికి అవకాశం కలుగుతోంది. సైక్రో ఎలెక్ట్రోడ్ పరిశోధనలు ఆ కార్యకలాపాలను వినను మనకు తెలియజేస్తున్నాయి.

జీవరస నిర్మాణ క్రమాలు

నాడీ మంతరంలో వివిధ నిర్మాణాలలో జరిగే జీవరస నిర్మాణ క్రమాలను గురించి చేసే పరిశోధనలు మెదడును గురించి చేసే పరిశోధనలకు సహాయపడుతున్నాయి.

మా పరిశోధక సంస్థలోని జీవ రసాయన క్రమాలగురించి, తదనంతరాలకు, వృద్ధాప్యానికి సంబంధించిన విభాగంలో జరిగే ప్రాణ వాయు సంయోగాన్ని గురించీ, మాంసకృత్తుల వ్యాపార క్రమాన్ని గురించీ పరిశీలించుతోంది. ఈ పరిశోధనపల్ల మెదడు పైపొరలో జరిగే ప్రాణవాయు సంయోగ వ్యాపార క్రమంలో ముఖ్యమైన విషయాలు తెలిశాయి. ప్రాణవాయుపు సంయోగ క్రమ విధానాల తీవ్రతలో మెదడుపై పొర ఎంతో సున్నితంగా పనిచేస్తుంది. కేంద్రనాడీ మండలంపైనచేసే ఔషధాలుఇవ్వినప్పుడు మేము ప్రధాన కార్యకలాపాలు దానికి అలవాటుపడినానికి ఎలా ప్రయత్నిస్తామో అప్పుడే జరిగే రసాయనిక క్రమ విధానాలు ఏమిటో వాటి లక్షణాలు ఏమిటో ప్రయోగాత్మకంగా పరిశీలించబడుతోంది. మెదడు మొత్తం మన్నితమైన రసాయనిక నిర్మాణాన్ని గురించి మనమిప్పుడు చెప్పగలిగిన స్థితిలో వున్నాము. ఈ విషయంలో జీవ రసాయన శాస్త్రజ్ఞులు జరిపే పరిశీలనలు, మెదడులోని నాడీ కణ నిర్మాణాన్ని గురించి జరిపేలో నేకరించబడిన సమాచారంతో పరిపోతున్నాయి.

మా సంస్థలోని న్యూజియంలో వెన్నెముకలేని ప్రాణుల నాడీమండలాలు, పీతను, కోతి, తిమింగలం, గుండుమీను మొదలైన వాటి మెదళులతోసహా అనేక జంతువుల నాడీ మండలాలు ప్రదర్శింపబడుతున్నాయి. ప్రాథమిక దశనుండి ఇన్నటివరకూ మానవ మస్తిష్క పరిణామ క్రమాన్ని గురించి ఎవరైనా ఇక్కడి తెలుసుకోగల్గుతారు.

(వి॥ వి॥ ప్రి ఛాత్ర నృశ్న)

ఉపాధ్యాయ దినోత్సవాలు

(3 వ పేజీ తరువాయి)

చేయుచున్న టీచర్లకు సంపత్సరానికి 7 రోజులు స్పెషల్ క్యాజువల్ లీవును వాడుకొన్నని ప్రభుత్వ ఉత్తర్వు యిన్నది. యింటిపై విద్యాశాఖ డైరెక్టర్ గారి హూర్తి వివరణకూడా వచ్చింది. కాన ఈ సౌకర్యమును టీచర్లు ఉపయోగించుకొనుటకు వీలుగా ఈ ఉత్తర్వులను తమ్మాన్‌కేట్ చేయాలని జిల్లాగోగల వివిధ మేనేజిమెంట్లను ఈ కౌన్సిల్ కోరుచున్నది.

13. ఉపాధ్యాయులు కట్టుకొనున్న ప్రావిడెంటుఫండ్ మొత్తాలను ఎంతవున్నదీ ప్రతి సంవత్సరం టీచర్లకు తెల్పుచుండాలని కడప జిల్లా పరిషత్తును ఈ కౌన్సిల్ కోరుచున్నది.

14. టీచర్లుకట్టుకొనున్న ప్రావిడెంటు ఫండు వాయిదాల మొత్తములను వివిధ సమితులు సకాలంలో జిల్లా పరిషత్తుకు ప్రతినెలా అడ్డెస్టుచేసి ప్రావిడెంటు ఫండు ఆప్పులు పుంజాయ చేయుటకు యిబ్బంది కలుగకుండా చూడాలని సమితుల ఆధికారులను ఈ కౌన్సిల్ కోరుచున్నది.

15. ఉపాధ్యాయులు కట్టుకొనున్న జీవిత బీమా వాయిదాల మొత్తములను ప్రతినెలా ఇన్యూరెన్స్ కంపెనీకి అడ్డెసు చేస్తూ, బీమా వ్యత్యయంలోయిబ్బందులు కలుగకుండా చూడాలని వివిధ సమితులను కౌన్సిల్ కోరుచున్నది.

16. ప్రాథమికపాఠశాలలో పనిచేయుచున్నట్ర విదార్హతను కలిగిన ఉపాధ్యాయులకు ప్రభుత్వముచారి ఉత్తర్వు మేరకు సెకెన్షనింకో నిమిత్తంలేకుండాఉపాధ్యాయులను హైస్కూళ్ళలో వారు పొందిన విద్యార్హతల ననుసరించి ఆ యా ఉద్యోగాలకు ప్రమోషన్ ఇచ్చినంయుకు జి. ఓ. ను అమలుజరచవలెనని కడప జిల్లాపరిషత్తును, అందలి సమితి అధికారులను కోరడమైనది.

17. 1.4.66 వ తేదీ నుండి మిగత ఉద్యోగులకువలెనే కంటర్మెంటిలకు పెంచిన ఏడు రూపాయల జులై 1966 తేదీ నుండి రద్దుచేసినందుకు ఈ కౌన్సిల్ తన విచారమును తెలియచ్చుచున్నది. ఆధిక ధరలతో అతికస్టవేతనమును తీసుకొనుచూ, దుర్భర జీవితమును గడుపుచున్న ఈ కంట్రాక్టులను రద్దుచేసిన డి. వి. పునరుద్ధరించి నిలిపివేసిన శేదీ సుండి ఇప్పించవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వమును కోరడమైనది.

రామచంద్రపురంలో

రాపచంద్రపురం ప్రాథమికోపాధ్యాయ సంఘంవారి ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆదేశానుసారంగా 12 వ తేదీ సాయంకాలము ఉపాధ్యాయుల రక్షణదినం జరిపారు. ప్రాథమికోపాధ్యాయులందరు బ్యాడ్జులుధరించి నినాదాలిస్తూ ఊరేగారు. ఇందులో ఉపాధ్యాయులుమహాత్మాగాన్నారు.

పిఠాపురంలో ఆనంతరం సభ జరిగింది. ప్రధానోపాధ్యాయులు సభాధ్యక్షులుగా ఎన్. జి. వో. సంఘాధ్యక్షులు

(ప్రియ నాయకులారా లియులో జరిగే ప్రాణ వాయు సంయోగాన్ని గురించీ, మాంసకృత్తుల వ్యాపార క్రమాన్ని గురించీ పరిశీలించుతోంది. ఈ పరిశోధనపల్ల మెదడు పైపొరలో జరిగే ప్రాణవాయు సంయోగ వ్యాపార క్రమంలో ముఖ్యమైన విషయాలు తెలిశాయి. ప్రాణవాయుపు సంయోగ క్రమ విధానాల తీవ్రతలో మెదడుపై పొర ఎంతో సున్నితంగా పనిచేస్తుంది. కేంద్రనాడీ మండలంపైనచేసే ఔషధాలుఇవ్వినప్పుడు మేము ప్రధాన కార్యకలాపాలు దానికి అలవాటుపడినానికి ఎలా ప్రయత్నిస్తామో అప్పుడే జరిగే రసాయనిక క్రమ విధానాలు ఏమిటో వాటి లక్షణాలు ఏమిటో ప్రయోగాత్మకంగా పరిశీలించబడుతోంది. మెదడు మొత్తం మన్నితమైన రసాయనిక నిర్మాణాన్ని గురించి ఇనమిప్పుడు చెప్పగలిగిన స్థితిలో వున్నాము. ఈ విషయంలో జీవ రసాయన శాస్త్రజ్ఞులు జరిపే పరిశీలనలు, మెదడులోని నాడీ కణ నిర్మాణాన్ని గురించి జరిపేలో నేకరించబడిన సమాచారంతో పరిపోతున్నాయి.

మా సంస్థలోని న్యూజియంలో వెన్నెముకలేని ప్రాణుల నాడీమండలాలు, పీతను, కోతి, తిమింగలం, గుండుమీను మొదలైన వాటి మెదళులతోసహా అనేక జంతువుల నాడీ మండలాలు ప్రదర్శింపబడుతున్నాయి. ప్రాథమిక దశనుండి ఇన్నటివరకూ మానవ మస్తిష్క పరిణామ క్రమాన్ని గురించి ఎవరైనా ఇక్కడి తెలుసుకోగల్గుతారు.

(వి॥ వి॥ ప్రి ఛాత్ర నృశ్న)

రాజమండ్రిలో

రాజారావు వర్ధంతి సభ

రాజమండ్రి, సెప్టెంబరు 14

రాజమండ్రి తుమ్మలావ యువజన బృందం ఆధ్వర్యాన 10 వ తేదీ రాత్రి శ్రీ ఏలూరి సత్యనారాయణ అధ్యక్షతను కీ॥ శే॥ రా॥ రాజారావు వర్ధంతి జరిగింది. శ్రీ యార్లగడ్డ అప్పారావు స్వాగతం చెప్పారు.

రాజారావుగారి మిహోన్నత కామయ్యం. సహన సామర్థ్యం, గురించి మాట్లాడుతూ తమ పౌందర్య సృతికథా శ్రీ రాజారావు వ్యాసాలు వ్రాసేవారని శ్రీ మహతి చెప్పారు.

శ్రీమతి శాంత, శ్రీయుతులు జి. యస్. బాలాజీరావ్, శ్రీపాద లలితవట్టాది, కొండపల్లి భాస్కరరావు, వి. బి. వీరాచారి, కందుకూరి శ్రీరామము, వి. యస్. భాస్కరరావు, జి.ఎం. రామారావు, వడాల రామారావు వి నాగేంద్రాజి, ప్రభృతులు స్వర్గీయ రాజారావుగురించి విపులంగా ప్రసంగించారు.

శ్రీ నూరి అప్పారావు వందన సమర్పణ చేస్తూ రాజమండ్రి పట్టణంలో రాజారావు కుటుంబానికై వసూలు చేసిన నిధిని ప్రకటించాలని కోరారు. (వి. వి.)

సందిగామలో

కేంద్ర విభాగ కార్యవర్గి శ్రీ కొపురగిరి కృష్ణమోహనరావు నాయకత్వాన నందిగామ శాఖలూ ఆఫీసువద్ద 10 మంది జనసంఘ కార్యకర్తలచే పికెటింగు చేయబడింది. పోలీసులు వారిని గేటుపద్దనే అడ్డుచేశారు.

అంతకు పూర్వమే నందిగామ జనసంఘ నాయకులు శ్రీ పబ్బతి ఆనంతరాయుడు నాయకత్వమున అయిదారు వందలమంది జనసంఘ కార్యకర్తలచే పెద్ద పూరేగింపు తాలూకా ఆఫీసువద్దకు చేరినది. ప్రభుత్వులు ఆహారకార్పొరేషన్‌ను రద్దుచేయాలని, ఆకసపు ధూమిస్తు వట్టాన్ని పునసంహరించాలనీ, బంజర్లను చేరుతు పంచిపెట్టాలనీ, ఆధికకరలను అరికట్టలేని ప్రభుత్వము గద్దె దిగాలనీ నినాదాలుచేశారు.

తెనాలిలో జనసంఘ్ కార్యకర్తల పికెటింగ్-అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 14

మొన్న పుదయం కేంద్ర జనసంఘ్ ఆదేశానుసారం తెనాలి కార్యకర్తలు 14 గురు, శ్రీ టి. రామాచార్యులు, జిల్లా జనసంఘ కార్యదర్శి, నాయకత్వాన తాలూకా ఆఫీసుముందు పికెటింగ్ చేశారు. వెంటనే వారిని పోలీసులు అరెస్టు చేశారు. సాయంత్రం వరకూ పోలీసులు వారికి భోజనం గాని, ఆల్పాహారం గాని ఇవ్వలేదు.

11 న సాయంత్రం కొండి విగ్రహంవద్ద తెనాలి మండల జనసంఘ్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభను శ్రీ టి. రామాచార్యులు అధ్యక్షత వహించారు. (వి. వి.)

సందిగామలో

కేంద్ర విభాగ్ కార్యవర్గి శ్రీ కొపురగిరి కృష్ణమోహనరావు నాయకత్వాన నందిగామ శాఖలూ ఆఫీసువద్ద 10 మంది జనసంఘ కార్యకర్తలచే పికెటింగు చేయబడింది. పోలీసులు వారిని గేటుపద్దనే అడ్డుచేశారు.

అంతకు పూర్వమే నందిగామ జనసంఘ నాయకులు శ్రీ పబ్బతి ఆనంతరాయుడు నాయకత్వమున అయిదారు వందలమంది జనసంఘ కార్యకర్తలచే పెద్ద పూరేగింపు తాలూకా ఆఫీసువద్దకు చేరినది. ప్రభుత్వులు ఆహారకార్పొరేషన్‌ను రద్దుచేయాలని, ఆకసపు ధూమిస్తు వట్టాన్ని పునసంహరించాలనీ, బంజర్లను చేరుతు పంచిపెట్టాలనీ, ఆధికకరలను అరికట్టలేని ప్రభుత్వము గద్దె దిగాలనీ నినాదాలుచేశారు.

భారతదేశంలోని ఉష్ణవిద్యుత్తేంద్రాలకు రష్యా యంత్రాలు

ప్రీడేశాలలోని విమ్మువ్వ్ వ్యక్తి విపణులకూ వ్యాపారస్థులకూ సోవియట్ ఇంక్నోప్రోమ్ ఎక్స్‌పోర్ట్ వాణిజ్యసంస్థపేక సువరిచితమే. గ్రీపు, ఐ క్యు ఆర్ బ్ రిపబ్లిక్, ఫ్రాన్స్, లిబియాలలోనూ బాలా దేశాలకు యీ సోవియట్ సంస్థ ఏమ్యంద్యంత్రాలను, యంత్ర పరికరాలను సప్లయి చేస్తూ వుంది. ప్రత్యేకించి భారత దేశం నుంచి సంస్థకు పెద్దపెద్ద ఆర్డర్లు వస్తున్నాయి. భారతదేశంలో విద్యుత్ కేంద్రాల నిమ్మాణమ్యుతూన్న నైవేలీ, ఓఛ్రా, కోర్బాఉష్ణ విద్యుత్ కేంద్రాల కోసం ఆంధ్రాకు, యంత్రపరికరాలను అందజేస్తోంది నైవేలీ ఉష్ణవిద్యుత్ కేంద్రపు మొదటిభాగం రెండు సంవత్సరాల క్రితమే పని ఆరంభించింది. ముద్రాసు విద్యుచ్ఛక్తి గ్రిడ్‌కు అవసరమైన విద్యుదుత్పత్తిలో ఇప్పటికే ఆది కొన్ని లక్షల కిలోవాట్లను సప్లయి చేసింది. ఆ కేంద్రపు రెండవ విభాగ నిర్మాణం కూడా పూర్తి కావస్తోంది. సోవియట్ నిపుణులచే రూపొందింపబడిన నిర్మాణ పథకాల ననుసరించే ఆది నిర్మింపబడుతోంది. నైవేలీ కేంద్ర మువో 7 వ జనరేటరును కాలనిన యంత్ర పరికరాలు ఇప్పటికే సప్లయి చేయబడ్డాయి. ఆ కేంద్రపు విద్యుదుత్పాదక శక్తిని మరో రెండు లక్ష కిలోవాట్లు పెంచే పని కూడా త్వరలోనే ఆరంభమవుతుంది. భారత దేశంలోని పెద్ద విద్యుత్ కేంద్రాలలో ఒకటి అయిన యీ కేంద్రాన్ని ఇంకా పెద్దది చేయడానికి సోవియట్ డిజైనర్లు ఒక పథకాన్ని రూపొందించారు. ఈ సోవియట్ విపుణుల, ఆ పథకాన్ని గురించి నైవేలీఇన్నైట్ కార్పొరేషన్ అధికారులతో విచరించే నిమిత్తం గత ఫిబ్రవరి నెలలో ఢిల్లీకి వెళ్ళారు. భారత ప్రభుత్వ రంగంలోనున్న యీ సంస్థ ప్రతినిధులతూ, భారత విద్యుత్ శక్తి నిపుణులూ, సోవియట్ ఇంజనీర్ల కృషిని గురించి ఎంతో మంచి అభిప్రాయం కలిగివున్నారు. సోవియట్ తగనిరోగ్ డాయిలర్ ఫ్యాక్టరీలో తయారు చేయబడిన మరో నాలుగు శక్తి వంతమైన బా

చౌ ఎన్ లైపై ఆరోపణలు

కాంటన్ నగరంలో పోస్టర్లు

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 15

చైనా ప్రధాని చౌ-ఎన్-లైని విమర్శించే కొన్ని పోస్టర్లు ఈ వారం కాంటన్ నగర వీధుల్లో ప్రత్యక్షమైనట్లు హాంకాంగ్‌కు వస్తున్న యాత్రికుల ద్వారా తెలియవచ్చింది.

ఈ పోస్టర్లలో చౌ-ఎన్-లై పై మొత్తం 20 తీవ్రమైన ఆరోపణలు పేర్కొనబడినట్లు వారు చెబుతున్నారు.

సాంస్కృతిక విప్లవం యుద్ధ సన్నద్ధ చర్య

చైనా రక్షణశాఖ పత్రిక సంపాదకీయం

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 14

సాంస్కృతిక విప్లవం యుద్ధసన్నద్ధచర్య అని, చైనా సైనిక వారపత్రిక తన సంపాదకీయంలో చేయబడింది.

ఈ సంపాకీయాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది. పార్టీ అధ్యక్షుడు మావో త త్వ శాస్త్రిని ప్రతివారికి బోధించే లక్ష్యంతో, యీ ఉద్యమాన్ని ప్రారంభించారని యీ ప్ర సారంలో చెప్పారు.

రివిజనిజాన్నితొలగించడానికిప్రతిపుటింబకించడానికి ఇది మూలసాధనం. యుద్ధానికి ముఖ్యసన్నద్ధం కాడానికిగూడా యిది మంచి పద్ధతి అని యీ ప్రసారంలో తెలియజేశారు. ఈపత్రిక రక్షణ మంత్రి లిన్ పియావో, అధ్యక్షుడు మావో త్సే తుంగ్ నాయకత్వంలో ప్రచురించబడుతున్నది.

యుద్ధానికి తయారుగా పుండ వలసిందన్న మావో సలహాను మరచి పోవద్దని యీపత్రిక హ్వానింది, మావో బోధనలను వదువుకు, క్రామికవర్గ ప్రపంచాన్నిఉద్దీపింప చేసుకోమని సైనికులకు యీ పత్రిక విజ్ఞప్తి చేసింది.

ఎరువుల సబ్సిడీని అధికం చెయ్యడానికి కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

రాష్ట్రాలు అధిక పంటలు పండే గోధుమ, ధాన్యం, చౌన్న, మొక్కజొన్న, నజ్జ విత్తనాలను ఉపయోగించడానికి బాగా ముందుకు వచ్చాయని, అందుకు ఎరువులు అధికంగా అవసర మవుతాయనీ ప్రభుత్వం భావించి, వర్తమాన సంవత్సరంలో సబ్సిడీ యెయ్యడానికినిర్ణయించిన 10 లక్షల టన్నుల నత్రజని ఎరువులను యింకా పెంచడానికి నిర్ణయించినట్లు అధికార పూర్వకంగా ప్రకటించింది.

రష్యా నుండి అమెరికన్ దౌత్యోద్యోగి బహిష్కరణ

మాస్కో, సెప్టెంబరు 14

తన దౌత్య ప్రతినిధికి విముద్దమైన కార్యకలాపాలు చేస్తున్నందుప సోవియట్ ప్రభుత్వం నేడు ఒక అమెరికా దౌత్య ఉద్యోగిని బహిష్కరించింది. ఇక్కడి అమెరికా రాయబారకార్యాలయంలో రెండవ కార్యదర్శిగావుంటున్న అసోత్యవుద్యోగి వేద తోన్‌ల్డ్ ఆరప్.

హైద్రాబాద్ టెలిఫోన్ జిల్లా

మైమ్ స్కేలు క్లర్క్‌గా రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుతున్నవి. వేతపు స్కేలు రు. 110-4-150-5-175-E-B-6-205-7-240 మరియు మూమూలు ఆలవెన్సులు. మొత్తం ఖాళీల సంఖ్య 25 అందులో 9 షెడ్యూలు కులములు వారికి, 2 షెడ్యూలు తెగుల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. వయస్సు :-1-7-1966 నాటికి 18 సంవత్సరములు తక్కువ కాకుండాను 28 సంవత్సరములు మించకుండా అభ్యర్థులు పయస్సు కర్గిపించాలి, గరిష్ఠ వయో పరిమితి షెడ్యూలు కులము/షెడ్యూలు తెగల అభ్యర్థుల పట్ల 'అభ్యర్థులకు సూచనలు' అనే దానిలో వివరించినట్లుగా సడలింపులుండును. అర్హతలు: ఏ రాష్ట్రప్రభుత్వంలోని యూనివర్సిటీ లేదా బోర్డుచే నిర్వహించబడిన మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష అభ్యర్థులు పాస్అయుండాలి. యూనివర్సిటీ లేదా బోర్డుచే నిర్వహించబడిన హయ్యర్ సెకండరీ స్కూలయొక్క 10 th క్లాస్ పరీక్ష పాసైన అభ్యర్థులు అప్లయికారు.

షెడ్యూలు కులములు/తెగుల అభ్యర్థుల రిజర్వేషనుండు, మెరిట్‌పద్ధతి పరీక్షలోపొందిన మార్కుల శాతము, పేపా 2 లో తెలియ పర్చినట్లు అభ్యర్థిక అర్హతలను మరియు ఆటంకు పచ్చిన దొనన్ మార్కులు వీటన్ని టిని పరిగణనలోనికి తీసుకొని అర్హతగల్గిన అభ్యర్థులు సెలక్టు చేయబడుదురు.

పరిహాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 10-10-1966. మూవనలు మరియు ఎరహాస్తు పారములు జిల్లా మేనేజరు, టెలిఫోన్లు, హైద్రాబాద్ - 33 వారినుండి ఉచితముగా పొందవచ్చును. పూర్తిచేయబడిన దరఖాస్తులు, ఆసగబడిన డాక్యుమెంట్లతోసహా నేచునాగాని, లేదా దగ్గర ఎంప్లాయిమెంటు ఎక్సేంజి ద్వారాగాని లేదా గవర్నమెంటు సర్వీసులో వున్నవారు వారి ఆఫీసు ఆదికతి ద్వారాగాని యీ ఆఫీసుకు 10-10-1966 నాటికి చేరునట్లు పంపుకోవలయును.

సరిగా లేని దరఖాస్తులు మరియు లవస్యమగా అందిన దరఖాస్తులు నిరాకరించబడును. ఎటువంటి ఏజెన్సీ ప్రభావము లేదా రిక మెండేషన్లు ప్రయత్నం జరిగిన అర్హతులు అనర్హులుగా ఎంపబడును.

DA-6 (308) /66

ఉత్తర వియత్నాం యుద్ధం

ఒకేరోజు 5 అమెరికా విమానాలకూల్చివేత

వియత్కాంగ్ గెరిల్లాలచే 64 లారీల మందుగుండు సామగ్రి ధ్వంసం

సైగాన్, సెప్టెంబరు 14

ఉత్తర వియత్నాంలో నేడు 5 అమెరికా విమానాలు కూల్చివేయబడినాయని, ఉత్తర వియత్నాం వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

సైగాన్‌కు ఉత్తరంగా వున్న సైనిక కేంద్రాలపైన, తవిరనిర్మాణాలపైన, వియత్కాంగ్ గెరిల్లాలుదాడిచేశారు. చేపటాంబుతోటూ, ప్రేలుబుపదార్థాలతోనూ, నిండివున్న 64 లారీలను నాశనం చేశారు. ఒక ఆస్ట్రేలియా పౌరుణ్ణి పట్టుకున్నారు. సైగాన్‌కు ఏడు మైళ్ళ ఉత్తరంగావున్న ఆమెరికా నిర్మాణ కంపెనీకి చెందిన కటాలను నిలుపివుంచే కేంద్రంపై నేడు ప్రొద్దుపోధకరకుండు, గెరిల్లాలు దాడిచేశారు. పట్టుబడిన ఆస్ట్రేలియా పౌరునిపేరు జాన్ స్టిఫన్‌సన్, అ మె రి కా ప్రభుత్వం కేంద్ర నిర్మాణాలను కొనసాగిస్తున్న కంపెనికి చెందిన 8 మంది ఆస్ట్రేలియా పౌరులలో యీయన ఒకరు. దాడి జరిగినపుడు యితడు ఒక్కడే క్యాంపులో వున్నారు.

అమెరికా సైనిక కేంద్రాలపై దాడి

డానంగ్ సమీపంలోవున్న అమెరికా మెరైన్ సైనికుల కేంద్రంపై వియత్కాంగ్ దళాలు, భారీ పిరంగులతో కాల్పులు జరిపాయి. ముగ్గురు అమెరికా సైనికులు చనిపోయారు.

క్వాంగ్‌ఢీలో వున్న ఉత్తర వియత్నాం, మిస్సిల్ స్థావరంపై అమెరికా, విమానాల దాడి చేసిన సందర్భంగా, 5 అమెరికా విమానాలు కూల్చివేయబడినాయని, హనోయ్‌నుండి ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు ప్రకటించింది. రెండు అమెరికా విమానాలు కూలిపోయినాయని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

నాటో సైనిక కమిటీనుండి ఫ్రాన్స్ నిష్క్రమణ

పారిస్, సెప్టెంబరు 14

అక్టోబరు 1 నుండి తాను నాటో సైనిక కమిటీనుండి ఉపసంహరించు కొంటానని పారిస్‌లోవున్న నాటో శాశ్వత కౌన్సిల్‌కు నేడు ఫ్రాన్స్ తెలియచేసింది.

పారిస్‌లోని కేంద్ర కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో, ఫ్రెంచి శాశ్వత ప్రతినిధి పియ్యిరీ, దివియూస్సె యీరోజు ఉదయం చెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగార వ్యయం రు 15 కోట్లు తగ్గింపు

భారత - సోవియట్‌ల మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

బొకారో ఉక్కుకర్మాగార వ్యయం తగ్గింపు దాని, నమూనా త యా రు చే య డంలో దస్తూర్ అండ్ కంపెనీకి భాగం ఇవ్వడం విషయంపై భారత,సోవియట్ దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టును అమలుపరచే ప్రభుత్వ దళాలో 15 కోట్ల రూపాయల వ్యయం తగ్గించడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు తెలుస్తున్నది. 100 కోట్ల రూపాయల వ్యయం తగ్గించాలని దస్తూర్ కంపెనీ సూచించింది.

ప్రధమ దశలో అయ్యే రు 620 కోట్ల రూపాయల మొత్తం ఖర్చులో, 85 కోట్ల రూపాయల మేరకూ న మూ నా పనులో, దస్తూర్ కంపెనీకి భాగం వుంటుందని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టును అమలు పరచడానికి సంబంధించిన, సాంకేతికవ్యవహారంపై యీ మహాసంతంలోగానీ, వచ్చే మాసం చివరలో గానీ సంతకాలు జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఉధాంట్‌కు భద్రతా సంఘు దేశాల విజ్ఞప్తి

పదవీ విరమణ కూడదని

ఐ రా స, సెప్టెంబరు 15

ఐ రా స ప్రధాన కార్యకర్త పకనిసుండి విరమించుకోవాలన్న తననిర్ణయాన్ని పునఃపరిశీలించు కొనవలసినదిగా ఉ ధా ంట్ సు కోరడానికి భద్రతాసంఘంలోని 15 సభ్య దేశాలు నిన్న ఇక్కడ నిర్ణయించాయి.

అయితే ఈ విజ్ఞప్తిని ఆయనకు ఏవిధంగా చేయాలన్న అంశంపై పరస్పరం వారిలో సమాలోచనలు జరపడానికి విశ్వయించారు.

నేడు జరగవలసిన భద్రతాసంఘ జాంతిక సమావేశం వాయిదా పడింది.

సోవియట్ ప్రతినిధి నికోలాయ్ ఫెడరెంకో నిన్న ఇక్కడచేసిన విందు సందర్భంలో ఉధాంట్ పదవీవిరమణ నిర్ణయాన్ని మార్చు కోవాలని కోరే విషయంపై వీరగ్రీవాభి ప్రాయం తవిరింది. భద్రతా సంమానికి ఈ మాసం సోవియట్‌యూనియన్ అధ్యక్షత వహిస్తున్నది.

ఆర్జెంటినా, బ్రిటన్, బల్గేరియా, బ్రెజిల్, ఫ్రాన్స్, జపాన్,ఫోర్డాన్, మాలి, నెదర్లాండ్స్ న్యూజీలాండ్,నైజీరియా, ఉగాండా,సోవియట్ యూనియన్, అమెరికా, ఉరుగ్వే భద్రతా సంఘంలో సభ్యదేశాలుగా వున్న విషయం పాఠకులకు విదితమే.

తాత్కాలిక సర్వ సైన్యాధిపతిగా మానెక్‌షా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

భారత సర్వసైన్యాధిపతి జనరల్ పుహార మంగళం రేపు సోవియట్ యూనియన్‌కు బయలుదేరుతున్నారు. ఆయన పర్నాలుగు రోజులపాటు ఆదేశంలో పర్యటిస్తారు.

తాత్కాలిక పుండరం సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ మానెక్‌షా, శ్రీ బుహారమంగళం స్థానే తాత్కాలికంగా పనిచేస్తుంటారు.

నవంబర్‌లో దేశవ్యాపిత నిరసన సమ్మె

కేంద్ర ఉద్యోగుల సంఘాల సమాఖ్య జాతీయ సమితి నిర్ణయం

జయపూర్, సెప్టెంబరు 14

జీవన వ్యయసూచీకి నరిపడా కరువుభత్యం చెల్లించాలని, ఉద్యోగుల సంఘాలతో సంప్రదించి సక్రమమైన కరువుభత్యం సూత్రాన్ని రూపొందించాలని, తాత్కాలిక సహాయాన్ని ప్రకటించాలని డిమాండుచేస్తూ, ఈ కోర్కెల సాధనకు దేశవ్యాపితంగా న వం బరు రెండవ వారంలో ఒక రోజు నిరసన సమ్మె జరపాలనే జాతీయ కార్యవర్గ నిర్ణయాన్ని నేడిక్కడ కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల సమాఖ్య జాతీయ సమితి ఆమోదించింది.

దేశవ్యాపిత నిరసన సమ్మె జరపాలనే నిర్ణయంపై ఇంతవరకు తమ అభిప్రాయాన్ని ప్రకటించని కొన్ని కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరం, సమ్మె కోర్కెలలో కనీస వేతనాల చెల్లింపు కోర్కెను కూడా పొందు పర్చాలని ఇక్కడ సమావేశమైన కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల సమాఖ్య జాతీయ సమితి నిర్ణయించుకొన్నది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమితి సమావేశం నేటి రాత్రితో ముగిసింది.

నిరసన సమ్మెలో పాల్గొనే విషయంపై రైల్వే, రక్షణ శాఖల ఉద్యోగుల సమాఖ్యలు ఇంతవరకూ నిర్ణయం తీసుకోనందున ఈ సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తంచేసింది.

సమ్మె కోర్కెలను, కార్యక్రమాన్ని అవసరమయితే సప్తపాటు చేసుకోవటం ద్వారా, ఆ రెండు శాఖలోని ఉద్యోగులు ఈ ప్రయత్నానికి కార్యక్రమంలో పాల్గొనేలా నచ్చచెప్పి వప్పించేందుకు సకల ప్రయత్నాలుకొనసాగించవలసిందిగా సమావేశంతీర్మానం కార్యవర్గాన్ని ఆదేశించింది.

ఆ రెండు శాఖలలోని ఉద్యోగుల సమాఖ్యలు సమ్మెని బారాటంలో పాల్గొన నిరాకరించి నప్పటికి పోరాటాన్ని జయప్రదం చేసేందుపు తీసుకోవలసిన చర్య లన్నింటిని తీసుకొన వలసిందిగా జాతీయ కార్యవర్గాన్ని సమావేశం ఒకతీర్మానంలో కోరింది.

కచుపుభత్యం సూత్రంపై ఉద్యోగుల కార్మిక సంఘాలతో సంప్రతింపులుండా కమిషన్‌ను నియమించిన ప్రభుత్వ చర్యపై నిరసనగా ఆగ్టోబరు 1 న దేశవ్యా పితారణ సమెజరపాలనిసమావేశంనిర్ణయించింది

నాదెళ్ళ సమితి బి. డి. ఓ పరారీ

కొత్త అధ్యక్షుని ఎన్నికకు ముఖ్యమంత్రి వర్గం ఆటంకం

గుంటూరు, సెప్టెంబరు 15

నాదెళ్ళ పంచాయతి సమితి కొత్త అధ్యక్షుని ఎన్నిక ను నిన్న జరపవలసిన ప్రిసైడింగ్ ఆఫీసరుగానుసమావేశానికి హాజరు కాకుండా ముఖ్యమంత్రి సోపదైన శ్రీ వెంగళరెడ్డి వర్గం చేసింది.

గుంటూరుజిల్లా నాదెళ్ళపంచాయితీ సమితి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి నియోజక వర్గంలో వుంది. ఆయన వర్గమే గతతొమ్మిది సంవత్సరాలుగా స మి తి లో అధికారంలో వుంది.

ఇటీవల ఆసమితిఅధ్యక్షునికి వి. డి. ఓ.ను మధ్య విభేదాలు వచ్చాయి. ఈ వి. డి. ఓ కూడా గడిచిన 9 సంవత్సరాలుగా యిక్కడనే వుంటున్నాడు. ఈ వివాదంలో శ్రీ కాసు వెంగళరెడ్డి వి. డి. ఓ ను సమర్థించటంతో కమిటీ అధ్యక్షుడు రాజీనామా యిచ్చాడు.

కొత్త అధ్యక్షుని ఎన్నిక 14 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు జరుగుతుందని ఆర్. డి. వో. నోటీసులు పంపిం చాడు. ఇంతలో బ్రహ్మానంద రెడ్డిగారి వర్గంలో మునలం పుట్టింది. ఫలితంగా శ్రీ వెంగళరెడ్డి నియమించే అభ్యర్థి వోటిపోయేపరిస్థితి ర్పడింది. దానికి మూడవ అభ్యర్థిని సమావేశం ఒకతీర్మానంలో కోరింది.

కచుపుభత్యం సూత్రంపై ఉద్యోగుల కార్మిక సంఘాలతో సంప్రతింపులుండా కమిషన్‌ను నియమించిన ప్రభుత్వ చర్యపై నిరసనగా అగ్టోబరు 1 న దేశవ్యా పితారణ సమెజరపాలనిసమావేశంనిర్ణయించింది

బ్యాన్‌ఫరన్ జలసంధి ఈదేందుకు మిహిర్‌సేన్ నిశ్చయం

ఇస్తాంబుల్, సెప్టెంబరు 15

భారత - సింహళ చేలసుద్ర పార్ జలసంధినీ, యాసుద్రునే డార్డినెల్స్ జల సంధినీ యీది ప్రపంచ ఖ్యాతి గడించిన శ్రీ మిహిర్‌సేన్ వచ్చేనెలారం దాన్ఫరన్ జల సంధిని యీదడానికి నిర్ణయించుకొన్నారు.

పుదాం యూనివర్సిటీ క్వాత్రోత్సవం

పుదాం, సెప్టెంబరు 30 న అక్టోబరు 1 న రెండు రోజులు జరుగుతుంది.

అధిక ధరల నిరోధానికి ప్రత్యక్ష కార్యాచరణ

అవసరమని విజయవాడ సభలో కమ్యూనిస్టు నాయకుల ఉద్బోధ

విజయవాడ, సెప్టెంబరు 14

అధికధరల నిరోధానికి అక్టోబరు మాసంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కరోజు సంపూర్ణహర్తాల్ జరపాలని రాష్ట్రంలోని వివిధ కార్మికసంఘాలు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు సెప్టెంబరు 11 న హైదరాబాదులో యిచ్చిన పిలుపును జ య ప్ర ద ం చేయాలని నేటి రాత్రి ఇక్కడి సా హ ర ం గం చౌక్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గి శ్రీ దాసరి నాగభూషణరావు విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ దాసరి ప్రసంగిస్తూ, గత రెండు నెలలుగా కమ్యూనిస్టుపార్టీ దేశ వ్యాపితంగా అధికధరలను అరికట్టాలని ఉద్యమాన్ని సాగిస్తున్నదని, ఇవాళ జనసంఘం కూడ అదే చేస్తున్నదని తెలిపారు.

అధిక ధరల నిరోధానికి రాజకీయ అభిప్రాయ భేదాలతో నిమిత్తం లేకుండా సమైక్యంగా పోరాడాలన్నారు.

ధరలు పెంచరాని కారణా వ్యతికులను అరెస్టు చేసి, ప్రజల కర్ర నీళ్ళు తుడవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, నిత్యం ధర లను పెంచుతున్న గుత్త వ్యాపారులపై మాత్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవటంలేదని అన్నారు.

ప్రజల కష్టసుకాలపై వ్యాపారులు అధికలాభాలు గడిస్తున్న గుత్తపెట్టుబడిదారులకు, వారికి సౌ క ర్యా లు క ల్పి స్తు న్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా దీర్ఘకాలికంగా పోరాటం జరపాలని ప్రత్యక్ష పోరాట పంథాను అనుసరించి నిదే ధరలు తగ్గవని అయనఅన్నట్లుగా చేశారు.

ప్రజల డిపాజిట్లతో బ్యాంకులను నడుపుతున్న కొద్దిమంది గుత్త వ్యాపారస్థులు బ్యాంకులలోని డబ్బుతో దేశంలోని ఆహార ధాన్యాలను, నిత్యఆవశ్యకవర వస్తువులను కొనుగోలుచేసి, గిడ్డంగులలో నిల్వజేసి ధరలను పెంచుతున్నారని చెప్పారు.

కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల తన ఎన్ని కల ప్రణాళికలో బ్యాంకులపై సామాజిక అజమాయిషీ పుండాలనే అంశాన్ని జేర్చడానికి అంగీకరించింది. అనేక సంవత్సరాలుగా దీని అవసరాన్ని కమ్యూనిస్టుపార్టి నొక్కి చెపుతున్న పెదడెవిని పెట్టింది.

కనీసం రానున్న ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని ఈ నిర్ణయం చేసింది. గతానుభవాన్ని దృష్టులోకి తీసుకున్నపుడు దీనిని అమలు జరుపుతుందని చెప్పలేమని అన్నారు.

ఆవడి కాంగ్రెసులో తీర్మానించిన సోషలిజం, నాగపూరు కాంగ్రెసులో తీర్మానించిన భూసంస్కరణలు, ఇప్పుడు వాగ్దానాలుగానే మిగిలిపోయా యన్నారు.

నేడు దేశంలో ము రాష్ట్రాల్లో చూసినా గందరగోళం కన్పిస్తున్నదని, కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీలలో తగినంతమంది, కొన్ని రాష్ట్రాలలో తమ అంతరంగిక కలహాలలోనూ ప్రభుత్వా లున్నాయని చెప్పారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు రాష్ట్రాలలో జరుగుతున్న బంద్ ఉద్యమాలను విపరించారు.

రూపాయి విలువ తగ్గింపుకు ముందు, అనంతరం ధరలలో పున్న వ్యత్యాసాన్ని నిదర్శనంగా వివరించారు.

ఆంతరుముందు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గి శ్రీ టి. వెంకటేశ్వరరావు విజయవాడలోని బియ్యం నిల్వల పరిస్థితిని వివరిస్తూ ప్రస్తుతం వున్న 11 వేల టన్నుల బియ్యం నిల్వలు ప్రజానీకానికి కొద్దిరోజులకు మాత్రమే సరిపడతాయని, అక్టోబరు నుండి పట్టణంలో బియ్యం దొరకని పరిస్థితి ఏర్పడబోతున్నదన్నారు.

అంధ్రదేశానికి ధాన్యాగారమైన కృష్ణా జిల్లాకు నడిబొడ్డున ఈ పరిస్థితి ఏర్పడటం ఏవిధకరకమన్నారు.

విజయవాడలో ఈ పరిస్థితి ఏర్పడకుండా నివారించేందుకుకమ్యూనిస్టుపార్టీయేగాకుండా వివిధ రాజకీయ పక్షాలు కృషి చేయాలన్నారు.

ఈనెల 18 న కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకంగా గొప్ప ఉద్యమం ఎత్తుగనున్నదని, ఆ సందర్భంగా సబ్ కలెక్టరుకు ప్రస్తుత పరిస్థితిని నివేదించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోర నున్నామని, కనుక ప్రజానీకమంతా ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అప్పటికీ ప్రభుత్వం కన్ను తెరవకపోతే ఇంకా పెచ్చుపోయిలో ఉద్యమాన్ని సాగించాలని తెలిపారు.

సభ ప్రారంభంలో పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఎస్. రంగారావు ప్రసంగిస్తూ అధికధరల నిరోధక ఉద్యమంలో భాగంగానే ఈ సభ జరుగుతున్నదని తెలిపారు. (ని. వి.)

విజయవాడలో ధరల పెరుగుదల

1964 — 1966 మధ్య

విజయవాడ, సెప్టెంబరు 15

1964 మరిమిలా విజయవాడలో కొన్ని ప్రధానమైన నిత్య జీవితావసర వస్తువుల ధరల గురించి మా విలేకరి సేకరించిన సమాచారం యీ క్రింద పొందుపరుస్తున్నాం.

ఈ సంవత్సరం మార్చినెల నాటికి, యీ రోజుకు మధ్య ధరల పెరుగుదల ఎంత ఉధృతంగా పుందో యీ పట్టి ప్రత్యేకించి తెలియజేస్తుంది. —(సం.)

వరుస నెంబరు	సరుకులు	1966 సెప్టెంబరు 15	1966 మార్చి	1965 మార్చి	1964 మార్చి
1.	వేరుశనగ నూనె	5—00	3—80	2—40	2—20
2.	నువ్వుల నూనె	5—90	4—05	3—20	3—00
3.	కొబ్బరి నూనె	6—98	5—00	4—40	3—60
4.	కంది పప్పు	1—30	1—20	1—20	1—12
5.	పెసర పప్పు	1—45	1—25	1—20	1—12
6.	మినపప్పు	1—35	0—85	0—80	0—90
7.	శనగ పప్పు	1—40	0—90	0—90	0—56
8.	బెల్లం	1—25	0—80	0—75	0—94
9.	చింతపండు	1—90	1—80	1—75	1—12
10.	మిర్చి	6—00	5—40	2—10	2—50
11.	వంవదార	1—34	1—34	1—25	1—22
12.	బియ్యం (అత్యుత్తమ)	0—80	0—69	0—67	0—57

(ధరలన్నీ దశాంశ మానంలో)

గ్వాలియర్ కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

దిగారనికూడా ప్రతిపక్షనభ్యులెవిసర్శించారు.

తొలి వార్తలు

గ్వాలియర్, సెప్టెంబరు 15

విద్యార్థులపై నిన్న యిక్కడ పోలీసులు బాష్పవాయు టూటాలు ప్రయోగించారు.

144 సెక్షన్‌ను ధిక్కరించి విద్యార్థులు జరిపిన ప్రదర్శనలకు పోలీసుల వర్యకు పాల్పడ్డారు.

పోలీసులపై విద్యార్థులు రాళ్ళుదువ్వారని 81 మంది పోలీసులను, అధికారులను, 9 మంది విద్యార్థులు మృణాల్ గాయపడ్డారని అధికార్లు ప్రకటించారు.

6 వాహనాలు, రెండు దుకాణాలు, అగ్నిమాపక దళ వాహనం ఒకటి ధ్వంస మయినాయి.

గాయపడినవారిలో పోలీస్ సూపరింటెండెంట్ కూడా వున్నారు. నగర పోలీస్ అధికారికి కూడా గాయాలు తగిలాయి.

పోలీసులు జరిపిన లాఠీచార్జీలో 85 మంది విద్యార్థులు, పౌరులు గాయపడినారని పోలీసు అధికార్లు తర్వాత చెప్పారు.

నిన్నంతా కంటోన్మెంట్ ప్రాంతంలో విద్యార్థుల పై పోలీసులు లాఠీచార్జి జరిపారని, ఈ విద్యార్థుల్ని ఎక్కడ దొరికితే అక్కడ పట్టుకుని,కొట్టారని జిల్లాకమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

పోలీస్ అత్యాచారాలపై విచారణ జరిపించాలని జిల్లా కమిటీ కోరింది.

విద్యార్థుల్ని కొట్టిన ఒక సబ్‌ఇన్‌స్పెక్టరును సస్పెండు చేయాలని కోరుతూ నిన్న గ్వాలియర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పారిటెక్నిక్ నిర్మాణాలను సమ్మె ప్రారంభించటం పట్టణంలో ఉద్రిక్తత పీర్పడింది. విద్యార్థులు సమ్మె ప్రారంభించటం తోటే అధికార్లు 144 సెక్షన్ విధించారు.

మద్రాసు, పూరి ఎక్స్‌ప్రెస్‌ల కాలాల మార్పు అవసరం

శ్రీ పి. వి. రాఘవయ్య ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 15

మద్రాసు, పూరి ఎక్స్‌ప్రెస్సు రైళ్ళు హైదరాబాదును చేరుకునే కాలాన్ని, బయలు దేరేకాలాన్ని మార్చు చేయాలని విజయవాడ మున్సిపల్ కౌన్సిలు ప్రతిపక్ష నాయకులు శ్రీ పి, వి, రాఘవయ్య ఇలా ప్రకటిస్తున్నారు,

మద్రాసు, పూరీఎక్స్‌ప్రెస్ రైళ్ళుబయల్దు హైదరాబాదును చేరుకునే కాలాన్ని హైదరాబాదు నుంచి బయలుదేరే కాలాన్ని 1966 అక్టోబరునుండి రైల్వే అధికారులుమార్చారు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్సు ఉదయం 10-15 గంటలకు, పూరి ఎక్స్‌ప్రెస్సు ఉదయం 8-50 గంటల కాలంలో హైదరాబాదు చేరుకుంటాయి. సాయంత్రం 5-10,8 గంటల కాలంలో ఈ రెండు బండ్లు హైదరాబాదు నుంచి బయలుదేరుతాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజధానికి వెళ్ళడానికి, రాజధాని నుండి తిరిగి రావడానికి ఈ రైలుబండ్లు ఉద్దేశించబడినవి.

హైదరాబాదు ఈ బండ్ల రాకపోకల సమయాన్ని ఉదయం 8 గంటలకు, సాయంత్రం 8 గంటల అనంతరంగా, హోటలు, సర్కార్ బండ్లను ప్రయాణీకులను అందించే చోటు వీటిని మార్చాలి. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సార్‌వాక్‌లో అత్యవసర పరిస్థితి

మలేషియా ప్రభుత్వ ప్రకటన

కౌలాలంపూర్, సెప్టెంబర్ 15

మలేషియా ప్రభుత్వం, బోర్నియో దీవిలోని సారవాక్ ప్రాంతంలో నేడు అత్యవసర పరిస్థితి ప్రకటించింది

ఈ ప్రాంతం నుంచి మలేషియా ఇండోనేషియాల మధ్య కొన్ని సంవత్సరాలుగా ఘర్షణ సాగుతూ పుండడమే విషయం పాఠకులు తెలిసినదే. ఇటీవల కొంత కాలంగా మలేషియా ప్రభుత్వం సారవాక్ ముఖ్యమంత్రి తాహో కాలంగ్‌లింగ్‌కాన్‌ను తొలగించాలని ప్రయత్నిస్తున్నది

సారవాక్ రాష్ట్రంగాన్ని సవరించే బిల్లుపై సోమవారంనాడు మలేషియాపార్లమెంటులో చర్చ జరుగుతున్నపుడు పలేషియా ఉపప్రధాని టున్ అబ్దుల్‌రజాక్ ప్రకటించాడు.

సార్‌వాక్ రాష్ట్రాసనసభకు సమాఖ్య పరిచే అధికారమూ, సమాఖ్య ప్రభుత్వపు గవర్నర్‌పు తలుచుకోనే విధంగా రాష్ట్రాంగాన్ని సవరించాలని ప్రభుత్వ పుద్దేశం.

సమాఖ్య ప్రభుత్వానికి పెడారిటీ పున్న సార్‌వాక్ శాసనసభను రద్దుచేసి పెంటనే జనరల్ ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రిగా తాహో డిమాండు చేశాడు. కేంద్ర ప్రభుత్వం శాసన సభను సమావేశ పరచాలని కోరుతున్నది.

గురువాయు రప్పున్ కళాశాలలో తీవ్ర పరిస్థితి

కోజ్‌కోడ్ సెప్టెంబరు 15

గురువాయూరప్పన్ కళాశాలప్రిన్సిపాల్‌ను రాజీనామాచేయడం, కొంత మంది విద్యార్థుల్ని విద్యాసంస్థ నిరవధిక వ్రతం పాగించడంతో, అకడమిక్ కార్యక్రమం స్తంభించిపోయిందనీ ప్రభుత్వం పెంటనే కలుగజేసుకొని పరిస్థితిని చక్కదిద్దవలసిందిగా కేరళ రాష్ట్రవిద్యార్థి పెడరేషన్ కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్పందం కుదుర్చుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే, విద్యార్థుల ఆందోళన తీవ్రతరం కాక తప్పదని హెచ్చరించారు.

...ఇపుడు కలపండి

టినోపాల్ బాల్టీడు బట్టల కోసం ఒక పేకెట్!

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెలుపు చేయును

మామూలుగా ఒక బాల్టీడు బట్టలు ఉతకండి, అయితే ఆఖరిసారి జాడించే చేటప్పుడు మాత్రం ఒక పేకెట్ టినోపాల్ చేయండి, మీరెల్లని బట్టలు తళతళా మెరుస్తాయి, చీరెలు, దుప్పట్లు, షర్టులు, దో

గనుల పరిశ్రమకు ప్రత్యేక రుణ సంస్థ

ముడిఖనిజాల ఎగుమతి సలహా సంఘం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14

గనుల పరిశ్రమకు రుణ సౌకర్యం కల్పించే ఒక ప్రత్యేక ఆర్థిక సంస్థను ఏర్పాటుచేయాలని ముడి ఖనిజాల ఎగుమతి సలహా సంఘం సూచించింది.

గత సోమవారంనాడు ఇక్కడ సమావేశమైన ఈ సలహా సంఘం గనుల పరిశ్రమ ఆర్థిక వనరులను పరిశీలించి త్వరలో ఒక అందచా వేసేందుకు ఒక సబ్ కమిటీని నియమించింది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

ఎమ్. ఏ; ఎమ్. ఎస్సీ. హోం సైన్స్ ఫలితాలు

తిరుపతి, సెప్టెంబరు 12

1966 ఏప్రిల్ – మే మాస్టర్లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించిన ఎమ్. ఏ., ఎమ్. ఎస్సీ. (హోంసైన్స్) పార్టు II ఆఖరు సంవత్సరం పరీక్షలలో కృతార్థులైన విద్యార్థుల ఫలితాలు దిగువ తెలుపబడినవి.

ఎమ్. ఏ. (చైల్డ్. ఫామిలీ మేజర్)

ఫస్ట్‌క్లాస్: లేదు.

సెకండ్‌క్లాస్: 265 266

ఎమ్. ఎస్సీ. (చైల్డ్) ఫామిలీ మేజర్

ఫస్ట్‌క్లాస్: లేదు.

సెకండ్‌క్లాస్: 268 మాత్రమే.

ఎమ్. ఎస్సీ. (అప్లయిడ్ న్యూట్రిషన్ మేజర్)

ఫస్ట్‌క్లాస్: 270 మాత్రమే.

సెకండ్‌క్లాస్: 262 263 264 267 269

బొంబాయినుండి పోటికి కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకై దరఖాస్తులు

బొంబాయి, సెప్టెంబరు 14

రాబోవు సాధారణ ఎన్నికలలో బొంబాయిలోని శాసనసభ, లోక్‌సభ నియోజక వర్గాల నుండి పోటీ చేసేందుకు కాంగ్రెసు టిక్కెట్టి కోసం ఇంతవరకు 70 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులను బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపించినట్లు తెలుస్తున్నది.

వీరిలో ఆరుగురు మాత్రమే బొంబాయి లోక్‌సభ నియోజక వర్గాల నుండి పోటీ చేయుటకు తమ దరఖాస్తులు పెట్టుకొన్నారు. వీరు కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మాజీ రక్షణ శాఖ మంత్రి (శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు (శ్రీ వి. కలకర్ణి మాజీ పార్లమెంటు సభ్యుడు (శ్రీ రాజ్‌భోజ్ మధ్య నిషేధశాఖ మాజీమంత్రి శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదర్, శ్రీ ఆర్. డి. భండారె.

అఖిల భారత రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడైన ఆర్. డి. భండారె. ఆతని ముఖ్యవారు ఇటీవల కొన్నివారాలక్రితం కొత్తగా కాంగ్రెసులో చేరారు.

రాష్ట్ర శాసనసభలో ప్రస్తుతం సభ్యులైన 21 మందిలో 17 మంది తిరిగి శాసనసభ నియోజకవర్గాలలో పోటీచేయుటకు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

అభ్యర్థులు తమ దరఖాస్తులు పెట్టుకొనేందుకు గల గడువు రేపటితో ముగుస్తుంది. అందుచేత రేపటి రాత్రికి ఏ ఏ నియోజకవర్గాలకు ఎందరు అభ్యర్థులు తమ దరఖాస్తులు పంపించింది. తెలియగలదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

అక్టోబర్ 14 న జీవితభీమా ఏజెంట్లు నిరాహారదీక్ష

బొంబాయి, సెప్టెంబరు 14

తమ ఇబ్బందులను కేంద్రప్రభుత్వం, పార్లమెంటు సభ్యుల దృష్టికి తీసుకొనివచ్చేందుకుగాను జీవితభీమా ఏజెంటు దేశవ్యాప్తంగా అక్టోబరు 14 న ఒక రోజు నిరాహారదీక్ష జరపనున్నాడు.

జీవితభీమా ఏజెంట్ల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. ముద్‌గిల్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశాడు.

దేశంలో 1,75,000 మంది జీవితభీమా ఏజెంట్లు గలరని ఆయన తెలిపాడు.

చదవండి! చందాదార్లుగా చేరండి!

విశాలాంధ్ర





విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాఘవేంద్రరావు, నవ్యాంధ్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1, ప్రధాన సంపాదకులు పేర్ణమిడి అంజనీదేవి